# Launch of India-Bhutan Satellite

November 26, 2022

## భారత్-భూటాన్ ఉపగ్రహ ప్రయోగం

**నవంబర్ 26, 2022**

1. భారత్ మరియు భూటాన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఇండియా-భూటాన్ శాట్ (SAT) నేడు ఇస్రో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ) ద్వారా అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. భారత్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి భారత్‌కి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్-06 మరియు ఇతర ఉపగ్రహాలతో పాటు ఇండియా-భూటాన్ శాట్‌ను పీఎస్ఎల్వీ సీ54 మోసుకెళ్లింది.

2. ఇండియా-భూటాన్ శాట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భూటాన్ సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి గౌరవనీయ లియోన్‌పో కర్మా డొనెన్ వాంగ్డీ సారథ్యంలోని ఉన్నత స్థాయి భూటాన్ బృందం ప్రత్యేకంగా శ్రీహరికోట వచ్చింది. వారం రోజుల పరిచయ కార్యక్రమంలో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్న 18 మంది సభ్యుల భూటాన్ మీడియా బృందం కూడా ఇండియా-భూటాన్ శాట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు శ్రీహరికోటను సందర్శించింది.

3. ఉపగ్రహ నిర్మాణం, టెస్టింగ్, అలాగే ఉపగ్రహ డేటా ప్రాసెసింగ్ మరియు విశ్లేషణపై బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో భూటాన్ ఇంజినీర్లకు ప్రత్యక్షంగా శిక్షణనివ్వడం ద్వారా వారి సామర్థ్యాల పెంపు ప్రక్రియలో భారత్ సహాయాన్ని అందించింది. ఈ ప్రక్రియ అంతిమంగా భూటాన్ కోసం తీర్చిదిద్దిన ఉపగ్రహాన్ని సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి తోడ్పడింది. అదే ఉపగ్రహం నేడు ప్రయోగించబడింది.

4. భూటాన్‌లో సహజ వనరుల నిర్వహణ కోసం అవసరమైన హై రిజల్యూషన్ చిత్రాలను ఇండియా-భూటాన్ శాట్ అందిస్తుంది.

5. ఇస్రో తోడ్పాటుతో థింపులో నిర్మించిన దక్షిణాసియా ఉపగ్రహ గ్రౌండ్ ఎర్త్ స్టేషన్‌ను 2019 ఆగస్టులో ప్రధాని మోదీ భూటాన్ పర్యటన సందర్భంగా, ఇరు పక్షాలు సంయుక్తంగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 26, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.